# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 19 సంచిక: 22 | మంగళవారం, 23 సెప్టెంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## భూములు, ఆస్తుల ధరలు బూమ్!

వచ్చే నెల నుంచే కొత్త విలువలు అమల్లోకి?

ఆదాయం పెంపే లక్ష్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు

ఖాళీ స్థలాల విలువలు 150 శాతం మేరకు పెరిగే చాన్స్

అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువలు కూడా 50 శాతం పెరుగుదల

వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలుగా ఖరారు

విలువల సవరణ కోసం సబ్ రిజిస్ట్రార్లకు ప్రత్యేక ఫార్మాట్ పంపిన ప్రభుత్వం



2

## సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా..

### ఒక్కో కార్మికుడికి లక్షల్లో బోనస్

సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన ప్రభుత్వం..
సింగరేణి లాభం రూ.2,360 కోట్లు..
లాభాల్లో 34 శాతం కార్మికులకు బోనస్..
ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 బోనస్..
కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్..
మొత్తం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.819 కోట్ల బోనస్ ఇస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కార్మికుల లాభాల వాటా ప్రకటన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకాగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎంపీలు రఘురాం రెడ్డి, బలరాం నాయక్, సింగరేణి సీఎండీ బలరాం, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి 202425 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాలలో కార్మికులకు ..మిగతా 2లో

# హైకోర్టు ఆదేశాలను బేఖాతరు

### సెలవు దినాల్లో కూల్చివేతలపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని ఆరోపణ

బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతోందన్న కేటీఆర్

మంత్రులు, పెద్దల నిర్మాణాలను వదిలేశారని విమర్శ

కూల్చేసిన కార్యకర్త ఇంటిని తిరిగి కట్టిస్తానని హామీ





**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై బుల్డోజర్లతో దాడులు చేస్తోందని, ఇది పూర్తిగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ..మిగతా 2లో

## సమస్యలు తీరకుంటే ఆ ఎన్నికలు బహిష్కరించండి

కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు

ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్

స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య

2

## సింగరేణి లాభాలకు ఎసరు.. కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు

సింగరేణి బోనస్‌పై రేవంత్ సర్కారును విమర్శించిన హరీశ్‌రావు

మొత్తం లాభంపై కాకుండా వాటా తగ్గించి బోనస్ ఇస్తున్నారని ఆరోపణ

శాతాలు పెంచి కార్మికులను మోసం చేస్తున్నారని ఫైర్



2

## ఎలాంటి సాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధం

మాజీ డీఎస్పీ నళిని ఇష్యూ పై స్పందించిన సీఎం రేవంత్



8

## వడివడిగా స్థానిక అడుగులు

బీసీ రిజర్వేషన్లపై కసరత్తు షురూ..

ఓటర్ల జాబితాలపై కులాలవారీగా మార్కింగ్

సీఎస్ నుంచి గ్రామ కార్యదర్శి వరకు ఏర్పాట్లలో నిమగ్నం

జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

రిజర్వేషన్లు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు తదితరాలపై సూచనలు



2

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే

మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం

పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి

పీవోకే తనంత తానే భారత్‌లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు



8

## 923 ఎకరాలను భూములను రక్షించాం

- ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్
- హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్
- డీఆర్ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్



2

## అమెరికాతో దౌత్యంలో కేంద్రం విఫలం

అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం

విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు

తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి



2

## ట్రంప్ హెచ్-1బీ వీసా దెబ్బ

ట్రంప్ హెచ్-1బీ వీసా నిర్ణయంతో తీవ్ర గందరగోళం

టేకాఫ్‌కు ముందు ఎమిరేట్స్ విమానం దిగేసిన భారతీయులు

మూడు గంటల పాటు ఆలస్యమైన విమాన ప్రయాణం



8



# వడివడిగా స్థానిక అడుగులు

- సీఎస్ నుంచి గ్రామ కార్యదర్శి వరకు ఏర్పాట్లలో నిమగ్నం
- జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- రిజర్వేషన్లు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు తదితరాలపై సూచనలు
- బీసీ రిజర్వేషన్లపై కసరత్తు షురూ.. ఓటర్ల జాబితాలపై కులాలవారీగా మార్కింగ్

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

ఎంత వీలుంటే అంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే దిశలో వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు వెలువడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి గ్రామ కార్యదర్శి వరకు అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది.

ఎన్నికల తేదీలను ప్రభుత్వం ఏ క్షణంలో ఖరారు చేసినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సీఎస్ కె. రామకృష్ణారావు ఆదివారం ఇచ్చిన ఆదేశాలతో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, గ్రామ కార్యదర్శులందరూ తాము నిర్వహించాల్సిన బాధ్యతల్లో మునిగిపోయారు. ఒకట్రెండు రోజుల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో విడుదలవుతుందని, ఆ తర్వాత వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలుస్తోంది.

**రెండు రోజుల్లో కులాల మార్కింగ్ పూర్తి**

సీఎస్ ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రిజర్వేషన్ల ఖరారు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని శనివారం రాత్రే కలెక్టర్లను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన ఆదేశించారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత నాలుగు రోజుల్లోనే రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీ ఓటర్ల జాబితాల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ కులాలను మార్క్ చేసుకునేలా జిల్లా పంచాయతీ అధికారుల (డీపీవో)ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా ఆదివారం అన్ని జిల్లాల్లోని పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాలపై కులాల వారీగా మార్కింగ్ మొదలుపెట్టారు. రెండురోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తికావొచ్చునని అధికారుల ద్వారా తెలిసింది. అయితే ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసేందుకు కనీసం వారం, పదిరోజులు పట్టొచ్చుననే అభిప్రాయంతోనూ కలెక్టర్లు ఉన్నట్టు తెలుస్తోంది.

**తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు!**

రాజకీయ పార్టీల గుర్తులపై జరిపే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలే మొదట జరిగే అవకాశాలున్నట్టుగా తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం చర్చనీయాంశమైనందున దాని ద్వారా ఈ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చునని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తుండటమే ఇందుకు కారణం. ఇవి ముగిశాక కొన్ని రోజుల అంతరంతో అంటే 2, 3 వారాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా చెబుతున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో జారీ తదితర అంశాలపై 2,3 రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారిక నిర్ణయం వెలువడవచ్చుననే ప్రచారం ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.

# సింగరేణి లాభాలకు ఎసరు.. కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు

- సింగరేణి బోనస్‌పై రేవంత్ సర్కారును విమర్శించిన హరీశ్‌రావు
- మొత్తం లాభంపై కాకుండా వాటా తగ్గించి బోనస్ ఇస్తున్నారని ఆరోపణ
- శాతాలు పెంచి కార్మికులను మోసం చేస్తున్నారని ఫైర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, కానీ చేతలు గడప కూడా దాటవనే విషయం మరోసారి రుజువైందని ఆయన ఎద్దేవా చేశారు. దసరా పండుగ వేళ కార్మికులకు తీపి కబురు చెప్పాల్సింది పోయి, చేదు వార్తతో వారిని తీవ్ర నిరాశకు గురిచేశారని సోమవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

సంస్థకు వచ్చిన మొత్తం లాభం రూ. 6,394 కోట్లను కాకుండా, కేవలం రూ. 2,360 కోట్ల నుంచి మాత్రమే బోనస్ లెక్కించడం దారుణమని హరీశ్‌రావు ఆరోపించారు. పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి చూపడం ద్వారా కార్మికులను ప్రభుత్వం వంచిస్తోందని అన్నారు. గతేడాది కూడా ఇదే పద్ధతిలో 50% వాటాకు కోత విధించారని ఆయన గుర్తుచేశారు. కష్టపడి పనిచేసి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టిన కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ నికర లాభం నుంచే కార్మికులకు వాటా ఇచ్చామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం లాభంలో మూడో వంతు పక్కనపెట్టి మిగిలిన దానిలో వాటా ఇవ్వడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. గతేడాది భవిష్యత్ ప్రణాళికల కోసం కేటాయించిన రూ. 2,283 కోట్లు ఏమయ్యాయో తెలియదని, ఇప్పుడు మరో రూ. 4,034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారని ఆరోపించారు. కార్మికుల హక్కుగా రావాల్సిన వాటాను ఎవరి జేబుల్లోకి మళ్లిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించినట్లుగానే మొత్తం నికర లాభంపై 34 శాతం బోనస్‌గా ప్రకటించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారి తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

# సమస్యలు తీరకుంటే ఆ ఎన్నికలు బహిష్కరించండి

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారుగతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

# భూములు, ఆస్తుల ధరలు బూమ్!

- వచ్చే నెల నుంచే కొత్త విలువలు అమల్లోకి?
- ఆదాయం పెంపే లక్ష్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు
- ఖాళీ స్థలాల విలువలు 150 శాతం మేరకు పెరిగే చాన్స్
- అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువలు కూడా 50 శాతం పెరుగుదల
- వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలుగా ఖరారు
- విలువల సవరణ కోసం సబ్ రిజిస్ట్రార్లకు ప్రత్యేక ఫార్మాట్ పంపిన ప్రభుత్వం

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

రాష్ట్రంలో భూముల విలువలు భారీగా పెరగనున్నాయి. ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మరోమారు కసరత్తు చేపట్టింది. ఖాళీ స్థలాల విలువలు 150 శాతం వరకు, అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్‌ల విలువలు 50 శాతం మేర పెరిగే అవకాశం ఉంది. అలాగే వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలకు పెరుగుతుందని సమాచారం. నివాస (రెసిడెన్షియల్), వాణిజ్య (కమర్షియల్) ప్రాతిపదికన వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల విలువలను భారీగా సవరించే కసరత్తు ఇప్పటికే ప్రారంభమవగా, రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్లందరూ రెండు రోజులుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు.

ఆదాయ వనరుల పెంపు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పనితీరును సమీక్షించింది. ఆదాయ పెంపు ప్రతిపాదనలను 15 రోజుల్లో ప్రభుత్వానికి పంపాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే మరోమారు భూముల విలువల సవరణ కసరత్తు జరుగుతోంది. నాలుగైదు రోజుల్లోనే కొత్త విలువల ప్రతిపాదనలు ప్రభుత్వానికి వెళ్తాయని, వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఈ విలువలు అమల్లోకి వస్తాయని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు చెపుతున్నాయి.

**ప్రత్యేక ఫార్మాట్ పంపిన ఉన్నతాధికారులు**

ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపలి భాగంలో ఉన్న కోర్ అర్బన్ ఏరియాలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో విలువల సవరణ ప్రక్రియ ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చింది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తాజాగా అర్బన్, సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని విలువల సవరణ కోసం క్షేత్రస్థాయిలోని సబ్ రిజిస్ట్రార్లకు ఉన్నతాధికారులు ప్రత్యేక ఫార్మాట్లు పంపారు. ఈ ఫార్మాట్‌లో భూముల విలువలను సవరించేందుకు అనుసరించాల్సిన ప్రక్రియను వివరించారు.

**నేడో, రేపో సబ్ రిజిస్ట్రార్ల ప్రతిపాదనలు**

ఉప సంఘం సమీక్షా సమావేశం ముగిసిన మరుసటి రోజే రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు రాష్ట్ర కార్యాలయంలోని ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. మరుసటి రోజు రాష్ట్రంలోని అందరు సబ్ రిజిస్ట్రార్లతో ఆన్‌లైన్‌లో సమావేశమై భూముల విలువల సవరణకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. దీంతో సబ్ రిజిస్ట్రార్లంతా నేడో, రేపో తమ ప్రతిపాదనలను మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీలకు సమర్పించనున్నారు. ఈ కమిటీలు ఆ ప్రతిపాదనలు పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు పంపనున్నాయి. వాటిని కలెక్టర్లు పరిశీలించి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించిన అనంతరం కొత్త విలువలు అమల్లోకి రానున్నాయి.

**మహిళలకు స్టాంపు డ్యూటీ తగ్గింపు!**

ప్రస్తుతం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు కలిపి రాష్ట్రంలో 7.5 శాతం వసూలు చేస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో భూముల ప్రభుత్వ విలువలను



పెంచినప్పుడు డ్యూటీలను తగ్గించడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే పద్ధతిని రాష్ట్రంలోనూ అమలు చేయాలని, స్టాంపు డ్యూటీ 1 శాతం తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే భూముల విలువల సవరణ ద్వారా రూ.2 వేల కోట్ల నుంచి రూ.2,500 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుండగా, స్టాంపు డ్యూటీ 1 శాతం తగ్గిస్తే రూ.1,000 కోట్ల వరకు ఆదాయం తగ్గే అవకాశం ఉండటంతో స్టాంపు డ్యూటీ తగ్గించాలా వద్దా అనే మీమాంస ప్రభుత్వ వర్గాల్లో కొనసాగుతోంది. అయితే మహిళల పేరిట రిజిస్ట్రేషన్లు జరిగితే స్టాంపు డ్యూటీ 1 శాతం తగ్గించే అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

**విలువల సవరణ ప్రాతిపదికలివే..**

వ్యవసాయ భూములు: 1) పూర్తిగా వ్యవసాయానికి మాత్రమే ఉపయోగపడేవి. 2) ఇండ్ల స్థలాలకు కూడా పనికి వచ్చేవి. 3) వ్యవసాయ భూములయినా, ఇండ్ల స్థలాలకు ఉపయోగపడేవి అయినా రాష్ట్ర, జాతీయ రహదారుల పక్కన ఉన్న భూములు.

వ్యవసాయేతర భూములు: 1) నివాసానికి ఉపయోగించే ఖాళీ స్థలాలు (రెసిడెన్షియల్). 2) రాష్ట్ర, జాతీయ రహదారులకు పక్కన ఉన్న స్థలాలు (కమర్షియల్). 3) అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లకు కూడా రెసిడెన్షియల్, కమర్షియల్ వర్తింపజేస్తారు. ఖాళీ స్థలాలు, అపార్ట్‌మెంట్లకు సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఎంత విలువ ఉందో అందులో 33-50 శాతం వరకు పెంచే వెసులుబాటు కల్పించారు. ఉదాహరణకు ప్రస్తుత ప్రభుత్వ విలువ గజానికి రూ.22,500 ఉన్న చోట బహిరంగ మార్కెట్ విలువ రూ.80 వేల వరకు ఉంటే అందులో 50 శాతం అంటే రూ.40 వేలు పెంచుకోవచ్చు. అదే బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి గజం రూ.1.50 లక్షల వరకు ఉంటే దాన్ని రూ.50 వేల వరకు పెంచవచ్చని సబ్ రిజిస్ట్రార్లకు పంపిన ప్రత్యేక ఫార్మాట్‌లో పేర్కొన్నారు. ఖాళీ స్థలాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న విలువలో కనీసం 60 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయన్నమాట.

# హైకోర్టు ఆదేశాలను బేఖాతరు

మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.


గాజులరామారంలో నిన్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "హైకోర్టుకు సెలవు ఉన్న రోజు చూసి మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. ఈ హైడ్రా బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతుంది తప్ప, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పెద్దల జోలికి వెళ్లదు" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి వారు ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖంలలో నిర్మాణాలు చేసినా వాటిని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు.

గాజులరామారంలో జరిగిన కూల్చివేతల్లో తమ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూడా పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇచ్చే పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. "గాజులరామారంలో ఇళ్లు కూల్చారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఇక ఆ పార్టీ సినిమా అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

# సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా..

మొదటిపేజీ తరువాయి





వాటాను రాష్ట్ర సర్కార్ ప్రకటించింది.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో సింగరేణి కార్మికుల పాత్ర కీలకం.. సింగరేణి కార్మికుల పోరాటం, కృషిని మా పార్టీ ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుంది.. రాష్ట్ర ఆదాయంలో కీలకంగా ఉన్న కార్మికులకు వాటా పంచుతున్నాం..సింగరేణి మూత పడుతుంది అనుకున్నప్పుడు.. కాకా వెంకట స్వామి అడ్డుకున్నారు.. సింగరేణి బలోపేతానికి కృషి చేస్తున్నాం.. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నాం.. దేశంలో ఎక్కడా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం లేదు.. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడాలని ఆయన సూచించారు. లాభాలలో కొంత పెట్టుబడులకు పెడుతున్నాం..కార్మికులతో మాట్లాడి.. విస్తరణ ఎలా ఉండాలనే దానిపై భట్టి విక్రమార్క చర్చిస్తారని పేర్కొన్నారు. గత పాలకులు టెండర్లలో పాల్గొనలేమని నిర్ణయం తీసుకుంది.. ఇది తప్పు, కార్మికులతో మాట్లాడి నచ్చచెప్పాం.. ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చిన గనులను వెనక్కి తీసుకోవడానికి కూడా ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు.

అయితే, ప్రైవేట్ సంస్థల ప్రాతినిధ్యం పెరిగితే, ఈ సంస్థ ఇబ్బందుల్లో పడుతుంది అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అందుకే మేం అలాంటి ఆలోచన చేయడం లేదు.. మేము కొంత పెంచాలి అనుకున్నాం.. శ్రీధర్ బాబు మా దగ్గరికి వచ్చి లేదు ఎక్కువ ఇవ్వాలని ధర్నా చేశారు.. అందుకే 34 శాతం బోనస్ ఇస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి ముందుకు నడవాలి.. ఓపెన్ మార్కెట్ తో పోటీ పడుతుంది. ఆయాచిత లబ్ది కోసం సింగరేణి చూడదు.. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. సింగరేణి కార్మిక సంఘాలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.. ఇప్పటికే, దసరా అడ్వాన్స్ 25 వేలు ఇప్పటికే ఇచ్చేశాం.. సింగరేణికి విద్యుత్ సంస్థలు, విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం బకాయి ఉంది.. ఇది క్లిష్టమైన సమస్య, ఆదాయం పెరగకుండా.. ధరలు పెంచకుండా ఏం చేయాలని ఆలోచిస్తున్నాం.. కేంద్రం వయబుల్ గ్యాప్ ఇస్తామనింది.. ఇప్పటి వరకు ఇవ్వలేదు.. GST కౌన్సిల్ మీటింగ్ లో భట్టి నివేదిక ఇచ్చారు.. వచ్చే ఐదేళ్లకు వయాబుల్ గ్యాప్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.. దీనిపై ప్రధాని మోడీ ఆలోచన చేయాలి.. కిషన్ రెడ్డి ప్రధాని దగ్గరికి వెళ్ళి రాష్ట్రానికి వయబుల్ నిధులు తెప్పించాలని రేవంత్ రెడ్డి కోరారు.

# అమెరికాతో దౌత్యంలో కేంద్రం విఫలం

- అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం
- విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి




**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

అమెరికాతో దౌత్య సంబంధాలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలోని కఠిన నిబంధనల వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళుతున్న మన దేశ విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన సుమారు 100 మంది ప్రముఖులు ఇతర దేశాల్లోని కంపెనీలకు సీఈఓలుగా పనిచేస్తున్నారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. వారి తెలివితేటలు, సేవలు మన దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు తిరిగి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు, మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు.

# 923 ఎకరాలను భూముల రక్షించాం

- ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్
- హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్
- డీఆర్ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్



**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):**

హైడ్రా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి విడిపించామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని అన్నారు. ఆరు చెరువులకు పూర్తిస్థాయిలో పునరుజ్జీవం కల్పించామని వెల్లడించారు.

గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆదివారం అక్కడ ఉన్న ఆక్రమణలను తొలగించామని వెల్లడించారు. నకిలీ పట్టాలు సృష్టించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించామని ఆయన అన్నారు. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, త్వరలోనే వాటి సంఖ్యను 72కు పెంచుతామని అన్నారు.

నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు ఉన్నాయని తెలిపారు. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ తెలిపారు. వాటిలో పూడికతీత పనులను ముమ్మరం చేశామని అన్నారు. అధిక కాలుష్యం కారణంగా నగరాల్లోనే ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయని రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తు అంతా యువతదే కాబట్టి, జెన్ జెడ్ తరం పార్కులు, చెరువుల గురించి ఆలోచించాలని సూచించారు.





# నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



**మెదక్, సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం) :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం పుణ్య క్షేత్రం నవరాత్రి శోభను సంతరించుకుంది. సోమవారం ఉదయం దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడుపాయల అభివృద్ధికీ ప్రత్యేక కృషి చేస్తున్నట్టు తెలిపారు. కనివిని ఎరుగని రీతిలో ఏడుపాయల పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గత నెల రోజుల నుండి ఎడతెరపి లేకుండా మంజీరా నది ఉధృతంగా ప్రవహించడం తెలిసిందే. గంగమ్మ తల్లి శాంతించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి నుండి వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనుంది. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నది. భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో ఈఓ చంద్రశేఖర్, నాయకులు ప్రశాంత్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



- **మేడ్చల్ మల్కాజిగిరి ప్రజావాణిలో 95 ఫిర్యాదులు**
- **అదనపు జిల్లా కలెక్టరు రాధికగుప్తా**

**శామీర్‌పేట, సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం) :**
ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి రాధికగుప్తా (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంటవెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ మాకొద్దు : మిర్జాపల్లిలో ఆందోళన



**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 22 ( ప్రజాస్వరం ) :**
చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మా కంపెనీ మాకొద్దంటూ మాజీ ఉప సర్పంచ్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా కలిసి కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు, ఈ కంపెనీ మాకొద్దని కంపెనీ నిర్మిస్తే మా పంటలు నాశనం అవుతాయని ఆందోళన చేపట్టారు, ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ మనోజ్ కుమార్ తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఉన్న ఫార్మా కంపెనీ నుండి వెలువడే కాలుష్యంతో గ్రామంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని ఆయన అధికారులు కోరారు, ఈ ఫార్మా కంపెనీ నిర్మాణం చేపడితే కాలుష్య జలాలన్ని కూడా పక్కనే ఉన్న చెరువులకు పోవడం జరుగుతుందని, దీంతో చెరువులో నీళ్లు త్రాడని వచ్చే పశువులకు రోగాలు రావడం జరుగుతుందని పంట పొలాలు కూడా నాశనం అవుతాయని అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమను నిలిపివేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృపావతి యాదగిరి, ప్రభాకర్, మనోజ్ కుమార్, అరుణ్, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**శామీర్‌పేట, సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం) :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా ప్రారంభం. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ, తెలంగాణ ఆచార సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సోమవారం శామీర్ పేట కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మలకు కొబ్బరికాయలు కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మ ఆడారు. అలాగే జిల్లా స్థాయి మహిళా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది బతుకమ్మ ఆడారు. అందంగా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను మధ్యలో మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ పండగను జరుపుకొన్నారు. సాంస్కృతిక



సారధులు పాడిన బతుకమ్మ పాటలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడుపులో బిడ్డతో కన్నుమూసిన గర్భిణీ





- **తాండూరు మాత శిశు ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన**

**తాండూరు, సెప్టెంబర్ 22(ప్రజా స్వరం):**
వికారాబాద్ జిల్లా తాండూరు మాత శిశు ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న వైద్యురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించి చికిత్స కోసం వచ్చిన గర్భిణీ పట్ల దురుసుగా ప్రవర్తించి చికిత్స అందించకపోవడంతో కడుపులో బిడ్డతో ఓ నిండు గర్భిణీ దవాఖాన సమీపంలో కన్నుమూసిందని మృతురాలి బంధువులు ఆరోపించారు. ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని కోడంగల్ నియోజకవర్గం రావులపల్లికి చెందిన అఖిల(23)ను పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం యానగుంది గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహాము జరిపించారు. వీరికి ఇదివరకే ఒక పాప ఉంది. అఖిల రెండోసారి కాన్పుకోసం తల్లిగారి ఊరు అయిన రావులపల్లికి వచ్చింది. నెలలు నిండటంతో ముందుగా తాండూరు పట్టణంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. అయితే గర్భిణీ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో సోమవారం తెల్లవారు జామున 1.45 గంటలకు తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి గర్భిణీ అఖిలను బందువులు తీసుకవచ్చారు. అఖిల కడుపులో బిడ్డ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చికిత్స చేయాలని కోరగా డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది పై ఫ్లోర్ లో ఉన్న డ్యూటీ డాక్టర్ కు సమాచారమిచ్చారు. ఐతే తెల్లవారు 6 గంటలవరకు గర్భిణీ పరిక్షించకుండ డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు బందువులు పేర్కొన్నారు. తెల్లవారు జామున కూడా డాక్టర్ చికిత్స చేయకుండా గర్భిణీ చికిత్సకు సంబంధించిన కేస్ షీట్ డ్యూటీ డాక్టర్ గర్భినిపై విసిరి వేశారు. ఐతే అప్పటికే కడుపులోని శిశువు లో కదలిక లేక గర్భిణీ పరిస్థితి మరింత విషమించింది. ఈ సమయంలో హైదరాబాదుకు తీసుకెళ్లాలని వైద్యురాలు కుటుంబీకులకు సూచించారు. దీంతో దవాఖాన నుండి వెళ్లిన కొద్ది సేపటికే అఖిల కడుపులో బిడ్డతో పాటు మృతి చెందింది. దీనితో గర్భిణీ అఖిల దేహాన్ని మాతా శిశు ఆసుపత్రి వద్దకు తీసుకు వచ్చి వైద్యుల నిర్లక్ష్యం పై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. బంధువుల రోదనలు మిన్నంటాయి. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. అఖిల డెలివరి విషయంలో నిర్లక్ష్యం వహించిన ఆసుపత్రి వైద్యులతో బందువులు వ్యాగ్వాదనకు దిగారు. అఖిల మృతి చెందడం పట్ల ఆందోళన చేశారు. ఈ సంఘటన ఆసుపత్రిలో ఉద్రిక్తంగా మారింది. నిర్లక్ష్యం వహించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న యాలాల పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ మృతి సమాచారం తెలుసుకుని ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాత శిశు దవాఖానాలో బాలింత మృతి సమాచారంపై రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనరేట్ అధికారులకు ఫిర్యాదు అందింది. ప్రాథమికంగా విచారణ జరిపిన ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్ కు నోటీసు జారీ చేశారు.



## మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు

**శామీర్‌పేట, సెప్టెంబర్ 22(ప్రజాస్వరం) :**

ఆలియాబాద్ మున్సిపల్ పరిధి ఆలియాబాద్ బస్ స్టాప్ లోని హనుమాన్ దేవాలయంలో నవ రాత్రులలో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ఆహ్వానించగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు మాజీ సర్పంచ్ కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం మధుసూదన్ రెడ్డి, ఎం నరసింహ, ఏ కార్తిక్, బి రాజు, వి సంజీవరెడ్డి, గుదె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పని భారం తగ్గించాలి





**శామీర్‌పేట, సెప్టెంబర్ 22(ప్రజాస్వరం) :**

శామీర్‌పేట, ముదుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రాల్లో పిహెచ్ సి లొ సెంటర్లో ఆశ వర్కర్ల తో ఆన్లైన్ వర్క్ పనులు చేయించవద్దని సోమవారం శామీర్ పేట, ముదుచింతలపల్లి మున్సిపల్ కేంద్రాల్లో ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆశలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆశా వర్కర్లతో ఆన్లైన్ పని చేయించకూడదని పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న ఎల్సిడిసి సర్వే అమౌంటు హెచ్బిఎన్సి ,హెచ్ బివైసి. ఎల్డర్లి కేర్ ట్రైనింగ్ ఇన్సెంటివ్ అడల్ట్ బిసిజి సర్వే ఇన్సెంటివ్ చెల్లించాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 18000 ఇవ్వాలని ఆశల సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఏ జిల్లాలో లేని విధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆశాల తోటి ఆన్లైన్ పని చేయించడం జరుగుతుంది. ఈ పనివారాన్ని తగ్గించమని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఇది ఆశలే చేయాలని కమిషనర్ చెప్తున్నారని ఆన్లైన్ వరకు చేయని యెడల ఆశాలను ఆశాలను విధుల నుంచి తొలగిస్తామని వారితోషకాలు వేయమని అధికారులు బెదిరిస్తున్నారు. మాతా శిశు ఆరోగ్యం కోసం ఆశలను నియమించడం జరిగింది. కానీ ప్రతి సర్వేకు ఆశలను వినియోగించుకుంటున్నారు. అయినప్పటికీ ప్రజారోగ్యం కోసం ఆశా కార్యకర్తలు తలవొగ్గి ఎన్నో సర్వేలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది. ఇదే పని తలబారం అనుకుంటే ఇప్పుడు గత రెండు సంవత్సరాలగా ఆన్లైన్ పని భారం కూడా ఆశాలపైనే వేస్తున్నారు. వీరికి దానికి సంబంధించిన టాబ్స్ స్మార్ట్ ఫోన్స్ నెట్ సౌకర్యం ఇలాంటివేవీ ఇవ్వకుండానే పనిచేయడం ఎంతవరకు సబ పని ప్రశ్నించడం జరుగుతుంది. ఇప్పటివరకు ఎన్ని సర్వేలు ఇన్సెంటివ్ లేకపోయినా చేసినప్పటికీ అధికారులు వాటిని గుర్తు పెట్టుకోవడం లేదు ఇప్పుడు ఆన్లైన్ పని చేయనన్ని చెప్పడంతో అధికారులు ఆశాలను మీరు ఏం పని చేస్తున్నారంటూ కించపరుస్తున్నారు. దయచేసి అధికారులు ఈ బెదిరింపులు మానుకుని ఆశల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని పాపులేషన్ కి తగ్గట్టుగా స్టాఫ్ ని ఇవ్వమని అడగాలని ఎవరి స్థాయిని బట్టి వాళ్లకు ఆ పనులు కేటాయించాలని డిగ్రీలు చదువుకుని కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వ్యక్తులు చేయాల్సిన పనుల్ని పనికి పారితోషికం పేరుతో నియమించుకున్న ఆశాలతో చేయించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని ఆశల ను ఆన్లైన్ పని నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





### అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్, సెప్టెంబర్ 22(ప్రజా స్వరం):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు,ఆసరా పెన్షన్ లకు సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుపై అత్యాచారం

- **విచారణ చేపట్టిన పోలీసులు**

**చిన్న శంకరంపేట, (ప్రజాస్వరం) :**

పశువుల పాకలో కట్టేసిన పశువుపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది, ఈ విషయం అంత సీసీ కెమెరాలో రికార్డు కావడంతో సంబంధిత సీసీ ఫుటేజ్ ను సిద్ధిరాములు పోలీసులకు చూపించి ఫిర్యాదు చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్జాపల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములు తన పశువులను గ్రామ శివారులోని పశువుల పాక లో పశువులను రోజు మాదిరిగా కట్టివేశాడు, గ్రామ శివారులోని ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు రోహిత్ పశువుల పాక వద్దకు వెళ్లి సంవత్సరంలోపు గల దూడపై అత్యాచారానికి పాల్పడ్డారు, సిద్ధ రాములు ఫిర్యాదు మేరకు ఎస్ఐ నారాయణ గౌడ్ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నకిలీ రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలి

- **ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్**

**శామీర్‌పేట సెప్టెంబర్ 22(ప్రజాస్వరం) :**







ప్రెస్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నకిలీ రిపోర్టర్లపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఉమ్మడి శామిర్ పేట మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి ఆధ్వర్యంలో శామిర్ పేట ఎస్ హెచ్ ఓ శ్రీనాధ్ కు, జినోమ్ వ్యాలీ ఎస్ హెచ్ ఓ గురువయ్యకు రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ... శామిర్ పేట, మూడుచింతలపల్లి మండలాల్లో నకిలీ రిపోర్టర్లుగా చలామణి అవుతూ ప్రజలపట్ల బెదిరింపులకు పాల్పడుతూ.. డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని రిపోర్టర్లమని చెప్పుకుంటూ తిరుగుతున్న వారిని గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కొంతమంది తాము పనిచేస్తున్న సంస్థ ఐడి కార్డు, ఎంప్యానల్ సర్టిఫికెట్, ఆర్ఎన్ఐ నెంబర్లు కూడా లేకుండా ఫీల్డ్ లో తిరుగుతున్నారని తమ దృష్టికి వచ్చిందని. మరి కొందరు వారి లిమిట్స్ దాటి యథేచ్ఛగా జర్నలిస్టుల ముసుగులో తిరుగుతూ వారి వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని కట్టడి చేయాలని కోరుతూ చట్టపరమైన నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. ఉమ్మడి శామిర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ పూర్తిగా సహకరిస్తుందని పోలీసులకు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గిరి ప్రసాద్, వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు శేఖర్, సభ్యులు శ్రవణ్, రవీందర్, శ్రీను, రవిగౌడ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణానికి భూ సేకరణ




- **నెలాఖరు లోపు పూర్తి చేయాలి**
- **రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**వికారాబాద్, సెప్టెంబర్ 22(ప్రజా స్వరం) :**




జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలతో పాటు రేడియల్ రోడ్ల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేసారు . హైదరాబాద్ శ్రీశైలం హైవే లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుంచి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకోవాలని,భూ సేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ,జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్షా



**శామీర్‌పేట, సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినందున, కార్యాచరణ ప్రకారం రోజు వారి పండుగ ఏర్పాట్ల చేయుటకు గాను సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఏంఎన్ఆర్ జ్యోతీ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో కార్యాలయ మేనేజర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ ఈఈ జి. సునీత, టౌన్ ప్లానింగ్ అధికారి ఏ. శ్రీధర్, రాకేష్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కన్నేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం కోసం యువత పాదయాత్ర అభినందనీయం

### సీపీఐ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్

**వికారాబాద్, సెప్టెంబర్ 22(ప్రజా స్వరం) :**





వికారాబాద్ జిల్లా పరిగి, నియోజకవర్గం, కుండాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం, తేదీ 28 నాడు జరుగుతున్న సందర్భంగా, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామం నుండి పరిగి వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ, మన ముందున్న సవాళ్లు తక్షణ కర్తవ్యం గురించి యువతను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగ విలువలైన సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికత్వం, ప్రజాస్వామ్యం గురించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు యువకులు పాదయాత్ర నిర్వహించడం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నిజమైన నివాళి అని, అటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన యువజన సంఘం అందరికీ ఆదర్శం కావాలని ఆమె అభినందించారు. పరిగి నియోజకవర్గ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు పీర్ మహమ్మద్, వెంకటేష్ మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటయ్య, లెక్చరర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని విమర్శించే స్థాయి, అర్హత మీకు లేదు

- పదేండ్లు బీఆర్ఎస్ అధికారం ఉన్న ప్రజ్ఞాపూర్ ఊర చెరువు సమస్యకు పరిష్కారం చూపలే
- పార్లమెంట్ ఎన్నికల్లో గజ్వేల్ మున్సిపల్ లో బీజేపీకే మెజార్టీ
- చెరువు నీటి అలుగుకు అడ్డుకట్ట వేసింది మీరు కాదా..?
- ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించావ్..?
- మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్‌ను విమర్శిస్తే సహించేది లేదు!
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి యాదవ్, బీజేపీ యువ నాయకులు గాడిపల్లి అనూప్



**గజ్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం ) :** పదేళ్లు మీకు అధికారం ఉన్న ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల సమస్యను పరిష్కారం చూపలేకపోయారని ప్రజలందరికీ తెలుసని గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, యువ నాయకుడు గాడిపల్లి అనూప్ అన్నారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ స్వగృహంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, బీజేపీ నాయకులు గాడిపల్లి అనూప్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రజలకోసం నిత్యం శ్రమిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న నాయకుడు అని, ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నిండి నీరు రోడ్డు మీద రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి వారం రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు వెంటనే సమస్య పరిష్కారం చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తే, గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు మీరు ఎందుకు ఉలిక్కి పడుతున్నారన్నారు. బీజేపీ పై , భాస్కర్ పై అవాకులు చవాకులు మాట్లాడిన వంటేరు విజయవర్ధన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, హెచ్చరించారు, ఇకపై బీజేపీ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు, ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రెస్ మీట్ పెట్టారని, బీఆర్ఎస్ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు,ఊర చెరువు నీరు రోడ్డు మీదికి రావడం మీ వెంచర్ వల్లే అని ఇటీవల మీ వెంచర్ కు వెళ్ళే రోడ్డు జేసీబీ తో తవ్వించింది నిజం కాదా అని అన్నారు, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాలన్నీ బయటకు తీస్తామని ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ రామచంద్ర చారి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, కొలుపుల నరేందర్, ఎల్ల మధు, గాడిపల్లి బలరాం,నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వంతెన ఎప్పుడు పూర్తి చేస్తారు?

## సీపీఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 22 ( ప్రజా స్వరం) :** పూర్ణపాడు లాబే సు వంతెన యొక్క పెండింగ్ పనులు పూర్తిచేసి ప్రజా రవాణాకి మార్గం చూపాలని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి కా,, తోట జీవన్న డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ గారికి జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బొత్స మోహన్ రావు లతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా మీడియా మాట్లాడుతూ,,, పార్వతీపురం మన్యం జిల్లాలో కొమరాడ మండలమైన నాగావలి నది పై వంతెన నిర్మాణం ఎప్పుడు జరుగుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు,,1996లో అటు ఒరిస్సా, ఇటు ఆంధ్ర సరిహద్దు గ్రామమైన వనిజ గ్రామం వద్ద జరిగిన పడవ ప్రమాదం లో సుమారు 36మంది చనిపోవడముతో అప్పటికి అధికారంలో తెలుగుదేశం ప్రభుత్వం వంతెన కడతామని హామీ ఇచ్చింది, 2006 వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది, అప్పుడు 2006 లో అంచనా ప్రకారం 3కోట్ల 50లక్షలతో మూడు పిల్లర్లతో ప్రారంభమై ఇప్పటికి సుమారు 20 సంవత్సరాలు అవుతుంది, ప్రస్తుతానికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నదనే సామెత లాగా పనులు నిలిచిపోయాయి,, ఇవతల జిల్లా నుండి అవతల గ్రామాలకు కొట్టు, తొడుగురాయిపురం, తులసవలస, బంధవలస, తాడంగ వలస, పూజారి గోడ, కుంభకోట, రావికోన, కర్లగండ, పాలెం, చెక్కవలస, మాదలింగి, తదితర గ్రామాలకు కష్టసుఖాలుకు, జిల్లా కేంద్రం న ఆఫీస్ పనులుకు గాను, చికిత్స కోసం ఆసుపత్రి లకు పోవడానికి వంతెన లేకపోవడముతో సుమారు 50 కిలోమీటర్లు చుట్టూ తిరిగిరావడం జరుగుతుంది అన్నారు, నది పై వంతెన లేకపోవడం ఈ ప్రాంత ప్రజల కష్టాలు వర్ణాతీతం, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్ణపాడు లాభేసు వంతెన కడతామని హామీ ఇచ్చినప్పటికీ కూడా గెలిచిన తర్వాత 11 నెలలు అయినా కనీసం ఈ వంతెన వైపు చూడలేని పరిస్థితి,,, అమరావతికి కోట్లాది డబ్బులు ఖర్చు పెడుతున్న నేపథ్యం లో పూర్ణపాడు లాభేసు వంతెన కోసం కనీసం 15 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉన్నది అన్నారు. కలెక్టర్ స్పందించి కొమరాడ మండలానికి 9పంచాయతీ లు 42గ్రామాల ప్రజల రాకపోకల సమస్య అయిన పూర్ణపాడులాబేసు పై వంతెన పూర్తి కొరకు చర్యలు తీసుకొని, ప్రజా రావణాకు సహకరించాలని ఆ మెమోరాండం తెలియపరిచాం.


# అక్రమ నిర్మాణానికి నోటీసులు






**శామీర్‌పేట, సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం) :** తూంకుంటలోని సర్వే నం.334 లో నోముల మధుసూదన్ రెడ్డి అక్రమ షెడ్డు నిర్మాణానికి నోటీసు ఇవ్వడం జరిగినది. తదుపరి సదురు భూ యజమాని పనులు నిలుపుదల చేయకపోవడంతో అట్టి నిర్మాణాన్ని సోమవారం సీజ్ చేయడం జరిగింది. ఈ నిర్మాణాన్ని సీజ్ చేసిన తరువాత ప్రతి రోజు పురపాలక సంఘ సిబ్బంది వెళ్ళి పర్యవేక్షించడం జరిగింది. సోమవారం వెళ్ళి చూడగా పనులు కొనసాగిస్తుండడంతో తూంకుంట పురపాలక సంఘ టౌన్ ప్లానింగ్ అధికారి ఏ.శ్రీధర్ వారి బృందంతో వెళ్ళి అక్కడ చేపడుతున్న పనులని నిలుపుదల చేయడం జరిగిందని. అక్కడ ఏ పని చేపట్టకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడమైనదనీ తెలియజేయడమైనది. టౌన్ ప్లానింగ్ అధికారి ఏ.శ్రీధర్ మాట్లాడుతూ నేడు రెండు చోట్ల అక్రమ నిర్మాణాలను నిలిపివేయడం జరిగింది. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారము టి ఎస్ బిపిఏఎస్ఎస్ చట్టము 2020 లోని నియమ నిబంధనలకు లోబడి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోబడునని. ఇట్టి పత్రికలలో ప్రచురించిన కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని కేవలం వ్యక్తి గత ప్రయోజనాలకు మాత్రమే ఇట్టి శీర్షికలు ప్రచురిస్తున్నారని తెలిపారు. ప్రజలు అందరూ కూడా బిల్డ్ నౌ ద్వారా భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి నిర్దేశించిన సమయంలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# అక్రమ యూరియా వాహనం పట్టివేత



**మెదక్, సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం) :** జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న ఒక డీసీఎం వాహనాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణమూర్తి పట్టుకున్నారు. వాహనంలో మొత్తం 250 యూరియా సంచులు ఉండగా, ఆ వాహనాన్ని టేక్మాల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "రైతుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న యూరియాను కొంతమంది వ్యక్తులు దాచి పెట్టి బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. అలాంటి వారు రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే, వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా ఫారంలలో అక్రమంగా యూరియాను నిల్వ చేస్తే, వారిపై కూడా కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మెదక్ జిల్లా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

# తొలిరోజు వైభవంగా బతుకమ్మ సంబరాలు

**కరీంనగర్, సెప్టెంబర్-22 (ప్రజాస్వరం) :** 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మను తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.మన తెలంగాణ,మన బతుకమ్మ పండుగ. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో,మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ.మహిళలు బతుకమ్మను తంగేడు పువ్వు,గునుక పువ్వు,సీతమ్మ పువ్వు, గుమ్మడి పువ్వులతో ఇలా తీరొక్క పువ్వులతో మన తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మను పేర్చుతారు.బతుకమ్మను పేర్చి తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మను ఆడుతారు.ఆట పాటలతో, జానపద గేయాల తో,కోలాటలతో, చిన్నారులు, మహిళలు బతుకమ్మను ఆడారు. సాంప్రదాయంగా మహిళల కట్టు, బొట్టులతో తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు.అనంతరం మహిళలు ఒకరికి ఒకరు అయనం ఇచ్చుకున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహిళలు,కాలనీ వాసులు బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.





# శరన్నవరాత్రులు ప్రారంభం

## కాళ్లకల్ వనదుర్గ కాల కంటి బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

## వందలాది మంది తరలివచ్చిన భక్తులు

## అమ్మవారి మాలాదరణ దీక్ష చేస్తున్న భక్తులు



**మనోహరబాద్ (ప్రజాస్వరం) :** దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాల్ గ్రామ లో గల శ్రీ శ్రీ కాలకంటి వనదుర్గ బంగారమ్మ మాత ఆలయం ఆవరణలో అమ్మవారిని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. కల్లకల్ తోపాటు ఆయా గ్రామాల భక్తులు అమ్మవారి మాలాదరణ దీక్ష చేపట్టారు. మెదక్ జిల్లా తూప్రాన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ శ్రీ గడి మైసమ్మ ఆలయావరణలో అమ్మవారిని ఏర్పాటు చేసి భక్తులు మాలాధరణ దీక్ష చేపట్టారు. వందలాది మంది అమ్మవారి దీక్ష చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు పురస్కరించుకొని ఆలయ వాళ్ళ వద్ద రోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కల్లకల్ శ్రీ బంగారమ్మ ఆలయం సోమవారం భారీ సంఖ్యలో హాజరైన భక్తులతో కిటకిట లాడింది. అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.









# ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

- **సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ ఇతర బకాయిలు చెల్లించాలి**
- **ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలి**
- **అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 22 ( ప్రజాస్వరం ) :**

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజవర్గం, సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చెరకు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే విజయచంద్ర ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గంతో పాటు బొబ్బిలి నియోజకవర్గం రైతులు అధికంగా చెరకు పండించే వాళ్ళని, ఈ పంట వాణిజ్య పంటగా రైతులు భావించే వారని అన్నారు. ఈ ప్రాంతాలకు చెందిన చెరకు రైతులంతా ఒకప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీగా పేరుందిన ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీకి సుమారుగా రెండు లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అయ్యేదన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఎన్సీఎస్ సుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం జరిగింది, ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ గాని, గ్రాడ్యుటీ ఇతర బకాయిలు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. ఈ ఫ్యాక్టరీలో పనిచేసిన పిఎఫ్ హోల్డర్స్, సీనియర్ ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వాళ్లలో ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నారని, వాళ్ళ కుటుంబాలకు ఈ బెనిఫిట్స్ రావడంలేదని, దీంతో వాళ్ళ కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ఫ్యాక్టరీని తిరిగి పున ప్రారంభించాలని కోరారు. ఫ్యాక్టరీ మూతపడడానికి గల కారణాలు తెలుసుకోవడానికి ప్రత్యేక కమిటీని వేయించాలని, చెరకు రైతుల, ఫ్యాక్టరీ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై సంబంధిత శాఖ మంత్రి కి విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశం వేదికగా స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రికి, అలాగే సంబంధిత కార్మిక శాఖ అధికారులకు వేడుకున్నది ఒక్కటే అది మా పార్వతీపురం నియోజకవర్గ ప్రాంతంలో ఉన్న



ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ తెరవడానికి, అందులో పని చేసిన సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ గ్రాడ్యుటీ మంజూరు, ఉద్యోగులను కొనసాగించడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ కోసం సంబంధిత మంత్రి, కార్మిక శాఖ అధికారులు వచ్చి పరిశీలించాలని కోరారు.



# నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం) :**

మండల కేంద్రమైన దౌల్తాబాద్ తో పాటు ఆయా గ్రామాలలో శరణ ప్రాంతంలోని దుర్గ భవాని అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. రోజువారీగా హోమాలు, సత్సంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దసరా వరకు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయ కమిటీ, అమ్మవారి మండపాల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది 9 రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం అన్నారు కార్యక్రమంలో అన్ని మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా నీలం మధు ముదిరాజ్ యువసేన

**ములుగు / గజ్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం):**

నీలం మధు ముదిరాజ్ యువసేన అభాగ్యులకు అండగా నిలుస్తుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో అందరికంటే ముందుంటూ సమాజ సేవకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది TMPS NMR యువసేన . TMPS NMR యువసేన వారి ఆదేశాల మేరకు ములుగు మండలం లక్ష్మక్కపల్లి లో నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి దండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అన్నెబోయిన మల్లేష్ చంద్రకళ కు ఇద్దరు కుమారులు, గత కొన్ని సంవత్సరాల క్రితం తండ్రి మరణించడం వారం రోజుల కింద వాళ్ల అమ్మ కూడా అనారోగ్యంతో మరణించారు, వారికి కుమారులు మాధక్రిష్ణ , కన్నయ్య ఉన్నారు. విద్య పరంగా తనవంతుగా ఈ సహాయాన్ని TMPSNMR యువసేన నాయకుల ద్వారా పంపించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో TMPS రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్,TMPS రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశ బోయిన శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరవేణి రంజిత్ ముదిరాజ్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగని రవి, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల గణేష్, Tmps రాష్ట్ర నాయకులు పల్లె బాబు, NMR యువసేన గజ్వేల్ ఇంచార్జ్ డాకూరి అర్జున్,శెట్టి శ్రీనివాస్ ఉప సర్పంచ్ జీడిచందు సంజయ్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శెట్టి బాలనరసింహులు, తాజా మాజీ సర్పంచ్ అన్నేబోయిన నరసింహులు, రామకృష్ణ, లక్ష్మణ్, పల్లె గణేష్, కృష్ణ ,హరీష్,ఎల్లయ్య ప్రభాకర్ ఇతరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22 ప్రజాస్వరం :**

మండల కేంద్రంలో శనివారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు మండల అధ్యక్షుడు పడాల రాములు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు కలిపి రూ.2,98,500 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రజలకు అవసరమైన సమయంలో అండగ నిలబడటం సీఎం సహాయ నిధి ప్రధాన లక్ష్యమని పేద కుటుంబాలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల పరిష్కారంలో ఈ నిధి విశేషంగా ఉపయోగపడుతోందన్నారు.ప్రతి అర్హుడికి ప్రభుత్వం అండగా ఉంటుందని లబ్ధిదారులు అందుకున్న చెక్కులను సద్వినియోగం చేసుకొని అవసరమైన చోట ఖర్చు చేయాలని సూచించారు.చెక్కులు స్వీకరించిన లబ్ధిదారులు తమపై చూపుతున్న ప్రభుత్వ సహకారం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలు స్వామి ప్రవీణ్ మండల పార్టీ నాయకులతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



- **ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22( ప్రజాస్వరం) :**

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా మండలంలోని తిర్మలాపూర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గిరిజ మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతీ రోజు భోజనంలో ఒక పూట చిరుధాన్యాలతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అభాకార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి ఆమె వివరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పెన్నిధి

- **కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22 ప్రజాస్వరం :**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు పెన్నిధి, అనారోగ్యబారిన పడినవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అపటి సుధాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం గొల్లపల్లి, మంతూర్ గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఐలపురం స్వామి రూ.24 వేలు, ఐలపురం మహేష్ రూ.30 వేలు, మంతూర్ గ్రామానికి చెందిన జీడిపల్లి మంజుల రూ.50 వేలు విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిది అంటే పేద మధ్య తరగతి కుటుంబాల నిధి అని అనారోగ్యంతో భాదపడుతున్న పేద మధ్య తరుగుతుల వారికి ఆర్థిక వేసులు బాటు అవుతుందని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం సహాయనిధి చెక్కుల విషయంలో అవినీతి పాల్పడిందని విమర్శించారు. మాది ప్రజా ప్రభుత్వమని దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారంతో భాదితులకు తక్షణమే అందచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి,నాయకులు మహేష్ యాదవ్, తూర్పు స్వామి, సిద్ధొల్ల స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జీడిపల్లి జనార్ధన్ రెడ్డి, ఈరమైన యాదగిరి, చందు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శిని నియమించాలి



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం) :**

మండలంలోని మాచిన్ పల్లి గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని గ్రామస్థులు జిల్లా పంచాయతీ అధికారిని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం వల్ల పలు సమస్యలు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి వల్ల పంచాయతీ పనులు సక్రమంగా సాగడంలేదని గ్రామస్థులు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామస్తులకు అవసరమైన ధ్రువపత్రాల జారీ వంటి ముఖ్యమైన పనుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం, గ్రామ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగేందుకు తక్షణమే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుద్దేడ స్వామి,భూషణం, నాగరాజు,నరసింహాచారి,నర్సయ్య,రాములు, రాంచంద్ర,సత్తయ్య,లక్ష్మయ్య,చంద్రయ్య,మల్లయ్య తదితరులున్నారు.

# బతుకమ్మ ఆడడం కోసం సీసీని వేసుకున్న మహిళామూర్తులు

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22 ప్రజాస్వరం :**


ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూస్తే ఏం లాభం లేకుండా పోయింది. అధికారులకు ప్రభుత్వానికి పలుమార్లు చెప్పిన పట్టించుకునే నాధుడే లేడు. బతుకమ్మ పండుగ అంటేనే ఆడపడుచుల కు ప్రత్యేకమైన పండుగ. తొమ్మిది రోజులు ఆడపడుచులు వివిధ రంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడుతారు. అలా బతుకమ్మ ఆడుదామంటే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు బతుకమ్మ ఆడే స్థలంలో బురదమయం ఉండడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి కానీ ప్రభుత్వం కానీ శుభ్రం చేసి మహిళలకు బతుకమ్మ ఆడుకోవడానికి సిద్ధం చేస్తారని ఎదురుచూసిన లాభం లేకుండా పోయింది. రాయపోల్ మండల కేంద్రంలో 6 వ వార్డులో బతుకమ్మలు ఆడే కామునికంతలో వర్షం నీరు నిలిచి బురదమయంగా ఉండడంతో మొదటి రోజు బతుకమ్మ ఆడడానికి మహిళలు ఇబ్బంది పడ్డారు. అది చూసి సోమవారం కాలనీలోని మహిళలు ముందుకు వచ్చి వారే సొంత నిధులతో ఎడ్లబండి సహాయంతో డస్ట్, సిమెంట్ తీసుకొచ్చుకొని సీసీ వేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వరద నీరు లేకుండా శుభ్రం చేస్తాడు అనుకుంటే ఎవరు పట్టించుకోవడంలేదని, మేమే బతుకమ్మ ఆడుకోవడానికి సౌకర్యవంతంగా మేమే సిసి వేసుకుంటున్నామని మహిళలు తెలిపారు. గతంలో గ్రామ పంచాయతీ నుంచి వీధిలైట్లు కానీ, గడ్డి, వరద నీరు, బురద లాంటివి ఏమున్న శుభ్రం చేసి మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి సిద్ధంగా ఏర్పాట్లు చేసేవారు. ఈసారి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని మహిళలు వాపోయారు.





ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
23.09.2025
మంగళవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com


### యుద్ధం అక్కర్లేదు...
# పీవోకే మనదే



- **మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం**
- **పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి**
- **పీవోకే తనంత తానే భారత్ లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు**

**మొరాకో, సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటుతున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్‌నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు.

పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్‌లో భారత్‌కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీ దానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

# ట్రంప్ హెచ్-1బీ వీసా దెబ్బ

- **ట్రంప్ హెచ్-1బీ వీసా నిర్ణయంతో తీవ్ర గందరగోళం**
- **టేకాఫ్‌కు ముందు ఎమిరేట్స్ విమానం దిగేసిన భారతీయులు**
- **మూడు గంటల పాటు ఆలస్యమైన విమాన ప్రయాణం**

**శాన్‌ఫ్రాన్సిస్కో సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్ 1బీ వీసాలపై తీసుకున్న ఆకస్మిక నిర్ణయం తీవ్ర గందరగోళానికి దారితీసింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి లక్ష డాలర్ల ఫీజు విధిస్తున్నట్లు ప్రకటించడంతో భయాందోళనలకు గురైన పలువురు భారతీయ ప్రయాణికులు, టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న విమానం నుంచి కిందకు దిగిపోయారు. ఈ అనూహ్య పరిణామంతో శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది.

వివరాల్లోకి వెళితే, శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి భారత్‌కు బయలుదేరాల్సిన ఎమిరేట్స్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికాను విడిచి వెళితే తిరిగి రాలేమేమోనన్న ఆందోళనతో ప్రయాణికులు విమానం దిగేందుకు సిద్ధమయ్యారు. దీంతో విమానంలో గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రయాణికులు తమ ఫోన్లలో వార్తలు చూస్తూ, ఏం చేయాలో తెలియక ఆందోళన చెందారు. పరిస్థితిని గమనించిన విమాన కెప్టెన్, ప్రయాణం రద్దు చేసుకోవాలనుకునే వారు విమానం నుంచి దిగిపోవచ్చని ప్రకటించారు. ఈ ఘటన కారణంగా విమానం సుమారు మూడు గంటలు ఆలస్యంగా బయలుదేరింది.

ఈ పరిణామాలపై ఓ ప్రయాణికుడు సోషల్ మీడియాలో వీడియోలను పంచుకున్నారు. "ఇది పూర్తి గందరగోళం. ట్రంప్ నిర్ణయంతో భారతీయ ప్రయాణికుల్లో భయం నెలకొంది. చాలా మంది విమానం దిగిపోవడానికే మొగ్గు చూపారు" అని ఆయన ఆ పోస్టులో పేర్కొన్నారు.

మరోవైపు, ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు కీలక సూచనలు జారీ చేశాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న హెచ్ 1బీ వీసా హోల్డర్లు



కనీసం రెండు వారాల పాటు దేశం విడిచి వెళ్లవద్దని కోరాయి. అలాగే, విదేశాల్లో ఉన్న తమ ఉద్యోగులు 24 గంటల్లోగా తిరిగి అమెరికాకు రావాలని సూచించాయి.

ఈ గందరగోళంపై వైట్‌హౌస్ స్పష్టత ఇచ్చింది. లక్ష డాలర్ల ఫీజు అనేది కొత్తగా హెచ్ 1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని, అది కూడా ఒక్కసారి చెల్లించే ఫీజు అని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. ప్రస్తుత వీసా హోల్డర్లకు, పునరుద్ధరణలకు ఈ నిబంధన వర్తించదని ఆమె స్పష్టం చేశారు. అమెరికన్ కార్మికులకు బదులుగా తక్కువ నైపుణ్యం ఉన్న విదేశీయులను నియమించడాన్ని అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ యంత్రాంగం తెలిపింది.

## ఎలాంటి సాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధం

- **మాజీ డీఎస్పీ నళిని ఇష్యూ పై స్పందించిన సీఎం రేవంత్**

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):** మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నళిని ఇష్యూ పై స్పందించారు. యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని కలిశారు యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. నళినిని కలెక్టర్ కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు.

కాగా నిన్న సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3) రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన Ruematoid arthritis అనే విలక్షణ కీళ్ల జబ్బు(= Blood cancer+ Bone Cancer) గత రెండు నెలలుగా టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.



## బీసీ రిజర్వేషన్ వ్యతిరేక రాజకీయ పార్టీలను
# తెలంగాణలో బొందపెడుతాం

- **బీసీ రిజర్వేషన్ల సాదన కోసం నవంబర్ 9న భువనగిరిలో బీసీల రాజకీయ యుద్దబేరి మహాసభ**
- **బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 22, (ప్రజాస్వరం ):** బీసీ రిజర్వేషన్ల వ్యతిరేక రాజకీయ పార్టిలను తెలంగాణలో రాజకీయంగా భూస్తాపితం చేస్తామని,బీసీ రిజర్వేషన్ల సాదన కోసం నవంబర్ 9న భువనగిరిలో లక్షలాది మందితో బీసీల రాజకీయ యుద్ధబేరి మహసభను నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చేసిన బిల్లులను రాష్ట్రపతి, అలాగే అసెంబ్లీలో చేసిన చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆమోదించి బీసీలకు తగిన న్యాయం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లను తమిళనాడు రాష్ట్ర తరహాలో పెంచడానికి 9వ షెడ్యూల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ ను..రాష్ట్రంలో రాజ్ భవన్ ను ప్రభావితం చేస్తూ..బీసీలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. బీసీలపై బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లులను చట్ట రూపంలో తీసుకురావాలని కోరారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా..బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కకుండా అగ్రవర్ణ పార్టీలు చేస్తున్న కుట్రలను ఎండగడుతూ..బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి నవంబర్ 9న భువనగిరిలో లక్షలాది మంది బీసీ సైనికులతో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను నిర్వహించి అగ్రవర్ణ పార్టీల కుట్రలను ఎండగడతామని ఆయన హెచ్చరించారు. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలని, లేకుంటే బిజెపికి వ్యతిరేకంగా బీహార్ ఎన్నికలలో బీసీలమంతా ప్రచారం నిర్వహించి..బిజెపి కుట్రలను చిత్తు చేస్తామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం మూలంగా బీసీలు అన్ని విధాలుగా నష్టపోతున్నారని, వెంటనే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, బీసీ క్రిమిలేయర్ రద్దు, ఉన్నత న్యాయస్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల అమలు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ప్రైవేట్ రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను కల్పించడానికి దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వానికి 42 శాతం రిజర్వేషన్ల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సమాచార కమీషనర్లు, ప్రభుత్వ సలహాదారులు, రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీల జనాభా ప్రాతిపాదికన మంత్రులు, క్యాబినెట్ చైర్మన్ లు, సీఎం పేసి నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, ప్రభుత్వ సెక్రెటరీలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించాల్సిందేనన్నారు. బీసీల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా ముందుకు తీసుకెళ్ళేందుకు బీసీ మేధావుల సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుని నవంబర్ 9న నిర్వహించబోయే భువనగిరి సభా వేదికగా రాజకీయ భవిష్యత్ ఎజెండాను ప్రకటిస్తామని వేముల మహేందర్ గౌడ్ తెలిపారు.

## సరళీకృత జిఎస్టీ మధ్యతరగతికి దసరా కానుక

- **స్వాతంత్ర్యం తర్వాత మధ్యతరగతికి ఇంతటి ఆర్థిక వెసులుబాటు ఏ ప్రభుత్వం ఇవ్వలేదు - కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా**
- **స్వదేశీ వస్తువులు వాడితే స్థానిక మార్కెట్ బలపడుతుంది - బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ**
- **జిఎస్టీ సంస్కరణలు ప్రజలకు భారీ ఉపశమనం కలిగించాయి,దసరాకి మన ప్రియమైన ప్రధాని గొప్ప కానుక ఇచ్చారు - అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి. ఎం రమేష్**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 22(ప్రజాస్వరం):** సోమవారం విశాఖ మహానగరంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరసురామరాజు నేతృత్వంలో నిర్వహించిన జిఎస్టీ అవగాహన ర్యాలీకి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ గారు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లిమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ హాజరయ్యారు .అక్కయ్యపాలెం ఎరుకుమాంబ గుడిలో నాయకులు దర్శనం అనంతరం అక్కడ ఉన్న ప్రతి షాప్ యజమానిని కలుసుకుని జిఎస్టీ వల్ల వచ్చిన మార్పులు అడిగి తెలుసుకొని కొత్త గా వచ్చిన మార్పులు గురించి వివరించి పుష్పము అందజేసి షాపులకు వచ్చిన వినియోగదారులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా మాట్లాడుతూ దసరా, దీపావళి సందర్భంలో ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప బహుమతిగా సరళీకృత జిఎస్టీని అందజేశారని పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్లు బలపడాలంటే ప్రజలు స్వదేశీ ఉత్పత్తులనే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ మాట్లాడుతూ జీవన బీమా, ఆరోగ్య బీమా, ఔషధాలు, వైద్య పరికరాలు, పాఠశాల పుస్తకాలు, వ్యవసాయ పరికరాలు, సిమెంట్ తదితరాలపై పన్నులు తగ్గించబడటం ప్రజలకు పెద్ద ఊరట కలిగించిందని ఈ జిఎస్టీ సంస్కరణలు ప్రజలకు భారీ ఉపశమనం కలిగించాయి అని దసరాకి మన ప్రియమైన ప్రధాని దేశ ప్రజలకు గొప్ప కానుక ఇచ్చారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కేతినేని సురేంద్రమోహన్,సుజాత రాజు, పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు దానేష్,రమేష్,నూకరాజు,జిల్లా సెక్రటరీ మహేష్,జిల్లా మీడియా ఇంచార్జ్ కోటేశ్వరరావు తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 22 ప్రజాస్వరం** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. బేగంపేట పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి (36) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్ది రోజుల నుంచి కుటుంబ సభ్యుల మధ్య జరుగుతున్న తగాదాలకు మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో ఆదివారం సాయంత్రం 7:30 గంటలకు తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు కుమ్మరి స్వామి భార్య కుమ్మరి రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**మాసాయిపేట, సెప్టెంబర్ 23( ప్రజాస్వరం)** : మాసాయిపేట మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు భాగంగా సోమవారం శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దుర్గామాత ప్రతిష్ట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఒక అవతారంలో అమ్మవారి దర్శనం కల్పిస్తారని ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు దర్శనం కల్పించినట్లు తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో అమ్మవారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దుర్గాభవాని కమిటీ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి పవన్ శ్రీనివాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు



## వనపర్తి జిల్లాలో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు
## జిల్లావ్యాప్తంగా కొలువుదీరిన అమ్మ వారు

**వనపర్తి, సెప్టెంబర్ 22 (ప్రజాస్వరం ):** వనపర్తి జిల్లా వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగాప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాల పండగ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాలలో వేద పండితులచే మంత్ర మంత్రాచ్ఛోరణ ల మధ్య అమ్మవారిని ప్రతిష్టించారు. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర దేవిగా దర్శనమిచ్చారు. జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డ శివాలయంలో,మున్నూరు కాపు సంఘంవారు బండారు వీధిలో ప్రతిష్టించిన అమ్మవారు, వెంకటేశ్వర దేవాలయంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, జిల్లా కేంద్రంలోని అన్ని కాలనీలలో అమ్మవారిని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు.నేటి నుంచి అక్టోబర్ రెండు తేదీ వరకు 11 రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహిస్తారు.భక్తుల ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో
## ఇసుక తోడేళ్లకు అంతం లేదా.

- **బీఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 22, (ప్రజాస్వరం):** జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ పి.అశోక్ కుమార్ కు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలోని చలివాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో భారీగా అక్రమ ఇసుక దందా జరుగుతున్న నిత్యం వందలాది ఇసుక ట్రాక్టర్లును అక్రమంగా దళారులు డంపింగ్ చేసి లారీల ద్వారా పట్టణ ప్రాంతాల తరలిస్తున్న సంబంధిత అధికారులు మైనింగ్ , రెవెన్యూ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ కరువై నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని చలివాగులో ఇసుక తీయడం వలన వరదలు వచ్చినప్పుడు పంట పొలాలు కొట్టుకుపోయిన సందర్భాలున్నాయని ఇసుక ట్రాక్టర్ కు 500 రూపాయల చొప్పున పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల ముందే దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారని గుడిల అభివృద్ధి పేరుతో ఇసుకను తరలిస్తూ దళారులకు అనువైన చోట డంపింగ్ చేసుకొని పట్టణ ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్న చోద్యం చేస్తున్నారని ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులను స్థానిక ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మాజీ మెంబర్ సంగి రవి,జిల్లా ఇన్చార్జ్ బచ్చల రామస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999